# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 188 బుధవారం 18- 03 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349



## 15 రోజులకు సరిపడా

# గ్యాస్ నిల్వలు సిద్ధం

**అమరావతి, మార్చి 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో గ్యాస్ సరఫరా విషయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ నుంచి కీలక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో 14 వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. మరికొన్ని మెట్రిక్ టన్నులు త్వరలో అందుబాటులోకి రానున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని స్పష్టం చేశారు. మరో 15 రోజులకు అవసరమైన గ్యాస్ నిల్వలు సిద్ధంగా ఉన్నాయని ముఖ్యమంత్రి వివరించారు.

ఆసుపత్రులు, హాస్టళ్లు, దేవాలయాలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రజలు ప్యానిక్ అవకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈకేవైసీ, ఓటీపీల ద్వారా గ్యాస్ సిలిండర్ల డైవర్షన్ లేకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు తక్షణం అందుబాటులోకి వచ్చే ప్రత్యామ్నాయాలపై అధ్యయనం చేయాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో ఇండక్షన్ స్టవ్స్ స్టాక్‌లను పెంచేలా చూడాలని ఆదేశించారు. గ్యాస్ కంపెనీలు స్వల్పకాలికంగా ఉత్పత్తి పెంచి, మెరుగైన పంపిణీ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్‌ను మరింత విస్తరించే అంశంపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీలోని కేజీ(కృష్ణా గోదావరి) బేసిన్‌లో ఉత్పత్తి అవుతున్న సహజ వాయువును పైప్డ్ నెట్వర్క్ ద్వారా ప్రజలకు సరఫరా చేసేలా చూడాలని పేర్కొన్నారు. సీఎన్జీ, పీఎన్జీల



వినియోగాన్ని గరిష్ఠంగా పెంచే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. ఈ సమావేశానికి సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు, పెట్రోలియం కంపెనీల ప్రతినిధులు, గెయిల్, ఓఎన్జీసీ అధికారులు హాజరయ్యారు.

**వంద శాతం గ్యాస్ అందిస్తున్నాం: మంత్రి నాదెండ్ల**

ఏపీలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. 100 శాతం ప్రజలకు గ్యాస్ అందిస్తున్నామన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఉండేవారని.. ఇప్పుడు వారు ఆరోగ్యశాఖ కిందకు మారినట్లు చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారుల కొరత ఉందని... వాటిని త్వరలో భర్తీ చేస్తామని ప్రకటించారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై నిఘా పెట్టామన్నారు. ఎక్కడ అక్రమ రవాణా జరుగుతున్నా ఉక్కుపాదం మోపుతున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.




## మరో రెండు నౌకలు

**మార్చి 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం వల్ల చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలు క్లిష్టంగా మారాయి. ఇలాంటి సమయంలో, ఈ కీలక మార్గాన్ని దాటుకుని మూడు భారత నౌకలు గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. 46,000 మెట్రిక్ టన్నుల ఎల్పిజి తో వస్తున్న భారత నౌక 'నందా దేవి' నేడు గుజరాత్‌లోని కాండ్లా పోర్టుకు చేరుకోనుంది. దీంతో పాటు, హోర్ముజ్ జలసంధి దాటి భారత క్రూడ్ ఆయిల్ నౌక 'జగ్ లాడ్కీ' 80 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌తో గుజరాత్ పోర్టుకు వస్తోంది. ఇవాళ వస్తున్న నందా దేవి నౌక, నిన్న ముంద్రా పోర్టుకు చేరుకున్న శివాలిక్ నౌకలు కలిసి మొత్తం 92,700 మెట్రిక్ టన్నుల ఎల్పిజి మోసుకొస్తున్నాయి. ఫలితంగా సుమారు 65 లక్షల గ్యాస్ సిలిండర్లు అందుబాటులోకి వస్తాయి. వీటికి తోడు భారత్‌కు చెందిన జగ్ లాడ్కీ నౌక 80 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ ఆయిల్‌తో గుజరాత్ పోర్టుకు వస్తుండటం శుభపరిణామం.

భారత నౌకాదళం పర్యవేక్షణలో, ఇంకా దౌత్యపరమైన చర్చల ఫలితంగా ఈ నౌకలు సురక్షితంగా జలసంధిని దాటాయి. వచ్చిన

2లో



# ఆకస్మిక తనిఖీ..

## పరుగులు పెట్టిన అధికారులు

**విజయవాడ, మార్చి 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మైలవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాసిరకం భోజనం అంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ స్వయంగా రంగంలోకి దిగారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో తారక రామానగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వడ్డిస్తున్న భోజనంపై విద్యార్థులను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. 'భోజనం రోజూ బాగోవడం లేదా? ఆ ఒక్క రోజే బాగోలేదా?' అంటూ విద్యార్థులను ఈ సందర్భంగా ప్రశ్నించారు. పాఠశాలలో భోజనం బాగుంటుందంటూ మంత్రికి బదులిచ్చారు విద్యార్థులు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఆ తర్వాత సమీపంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రాన్ని సైతం ఆయన సందర్శించారు. అందులోని చిన్న పిల్లలతో లోకేశ్ ముచ్చటించారు. ఆ తర్వాత పాఠశాల స్థితిగతులపై మైలవరం ఎంఈవో, హెడ్‌మాస్టర్‌తో లోకేశ్ మాట్లాడారు. ఆ క్రమంలో తనతో పాటు తెచ్చిన నివేదికపై ఎంఈఓతో లోకేశ్ చర్చించినట్లు తెలుస్తోంది.

ఉన్నతాధికారులు, పార్టీ శ్రేణులుకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే మంత్రి లోకేశ్ ఈ పాఠశాలను సందర్శించారు. లోకేశ్ పర్యటనపై మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కూ ఎలాంటి సమాచారం అందలేదని తెలుస్తోంది. మంత్రి లోకేశ్ రాకను తెలుసుకున్న విద్యా శాఖ అధికారులు మైలవరానికి పరుగులు తీశారు.

# ఇరాన్ యుద్ధం..

**భారత్ జోక్యం చేసుకుంటే పరిస్థితులు సద్దుమణుగుతాయి: ఫిన్లాండ్ అధ్యక్షుడు**




**అమెరికా,మార్చి 17 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్‌ల మధ్య తీవ్రమవుతున్న యుద్ధానికి భారతదేశమే ఏకైక విశ్వసనీయ పరిష్కార మార్గమని, ఉద్రిక్తతలను తగ్గించడం లో న్యూఢిల్లీ దౌత్యపరమైన పాత్ర పోషించాలని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ పేర్కొన్నారు. భారతదేశంలో తన అధికారిక పర్యటన (మార్చి 4 నుంచి 7) ముగించుకుని తిరిగి వెళ్లిన అలెగ్జాండర్ స్టబ్ తాజాగా ఓ ఇంటర్వ్యూ ఇచ్చారు. మధ్యప్రాచ్యం లో 18 రోజుల సంఘర్షణ ప్రపంచ విపత్తుగా మారకుండా నిరోధించడం కోసం భారత్ తన ప్రత్యేక స్థానాన్ని ఉపయోగించుకోవాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కోరారు అమెరికా, ఇరాన్ మధ్య శాంతి మధ్యవర్తిత్వం చేయడంలో భారత దేశం సహాయపడగలదని ఫిన్లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్ అభిప్రా యపడ్డారు. 'మనందరికీ కాల్పుల విరమణ అవసరం. భారత్ నిజంగా ఇందులో జోక్యం చేసుకోగలదా అని నేను ఆలోచిస్తున్నాను. పరిస్థితులను చక్కదిద్దడానికి విదేశాంగ మంత్రి జైశంకర్ కాల్పుల విరమణకు పిలుపునివ్వడం మనం చూశాం' అని స్టబ్ అన్నారు. భారత్‌కు అటు అమెరికా, ఇజ్రాయెల్‌తోనూ, మరోవైపు ఇరాన్‌తోనూ స్నేహ సంబం ధాలున్నాయని గుర్తు చేశారు.

ఇరు పక్షాలు న్యూఢిల్లీ పట్ల నమ్మకంగా ఉంటాయని అన్నారు కాగా, ఈ సమస్య నుంచి ప్రపంచాన్ని భారత్ మాత్రమే కాపాడగలదని అమెరికాకు చెందిన అనుభవజ్ఞుడైన వ్యూహకర్త,

2లో



## మత్స్యకారులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: మంత్రి కొల్లు రవీంద్ర

**నెల్లూరు: మార్చి 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ అభివృద్ధిపై కలెక్టరేట్‌లో మత్స్యకార నేతలతో సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాలను మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు. ఈ సమావేశంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీలు బీద రవిచంద్ర, కళ్యాణ్ చక్రవర్తి తదితరులు హాజరయ్యారు.

రూ.2500 కోట్ల పెట్టుబడులు రానున్నాయి..

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. జువ్వలదిన్నెలో ఏర్పడుతున్న సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్ మత్స్యకారులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు రూ.2500 కోట్ల పెట్టుబడులు రానున్నాయని, స్థానికంగా పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. మత్స్యకారులు కేవలం వృత్తిపరంగా మాత్రమే కాకుండా పారిశ్రామి

2లో



## మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీల అభివృద్ధి: మంత్రి నారాయణ

**విశాఖపట్నం, మార్చి 17 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గాజువాకలో మంత్రి నారాయణ ఈరోజు(మంగళవారం) ఉదయం పర్యటించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గాజువాక జోన్‌లోని గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను పరిశీలించారు.

అలాగే 76వ వార్డులోని హెచ్‌బీ కాలనీలో అల్లూరి సీతారామరాజు పార్క్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ..

2లో

## దివ్యాంగ శక్తి పథకం ప్రారంభానికి సర్వం సిద్ధం



**అమరావతి, మార్చి 17 క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ తీసుకు వచ్చిన స్త్రీ శక్తి పథకం విజయవంతమైంది. తాజాగా రాష్ట్రంలోని దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చింది. ఈ పథకాన్ని రేపు అంటే బుధవారం.. ఉగాది పండగ కానుకగా సీఎం చంద్రబాబు నాయుడు మంగళగిరిలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేశ్, ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ తదితరులు పాల్గొనున్నారు. ఈ పథకం ప్రారంభించిన తర్వాత.. దివ్యాంగులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, లోకేశ్, మాధవ్ తదితరులు ఆ బస్సులో ప్రయాణించనున్నారు.

2లో

## మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీల అభివృద్ధి: మంత్రి నారాయణ

నగరంలో డంపింగ్ యార్డు అవసరం లేకుండా ఎప్పటికప్పుడు చెత్తను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌కు తరలిస్తున్నామని తెలిపారు. గాజువాకలో 4.75 ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల వసతులతో పార్క్‌ను ప్రారంభించామని చెప్పారు. గత ప్రభుత్వం మున్సిపల్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి విమర్శించారు. మున్సిపాలిటీల్లో ప్రజలు కట్టిన పన్నులను ఇతర అవసరాలకు మళ్లించేసిందన్నారు. గత ప్రభుత్వం పక్కదారి పట్టించిన 1700 కోట్ల రూపాయల నిధులు ఇంకా మున్సిపాలిటీలకు రాలేదని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీల నిధులు అక్కడే ఖర్చు చేసేలా గ్రీన్ ఛానల్ తీసుకొచ్చామని వివరించారు. రాష్ట్రంలో ప్రతి ఇంటికీ తాగునీరు అందించేందుకు రూ.14 వేల కోట్లతో టెండర్లు పిలిచామని చెప్పారు. రాబోయే రెండేళ్లలో మున్సిపాలిటీల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

రూ.5000 కోట్లతో పలు నగరాల్లో పక్కా డ్రెయిన్లు నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి వచ్చే మరో రూ.4000 కోట్లతో తాగునీరు, డ్రెయిన్లు, రోడ్లు, లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మిషన్ మోడ్‌లో మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేలా ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్ట్‌పై రైట్స్ సంస్థతో కేంద్రం సర్వే చేయిస్తోందని... నివేదిక వచ్చిన తర్వాత కేంద్రంతో మాట్లాడి ప్రాజెక్ట్ చేపడతామని మంత్రి నారాయణ వెల్లడించారు.

## మత్స్యకారులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: మంత్రి కొల్లు రవీంద్ర

కవేత్తలుగానూ ఎదగాలని సూచించారు. ఇందుకోసం 125 ఎకరాల భూమిని అందుబాటులో ఉంచి మీవీజు పార్కులు ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వెల్లడించారు.

**వైసీపీ నేతలు అపోహలు సృష్టిస్తున్నారు..**

జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌పై మత్స్యకారులలో ఉన్న అనుమానాలను సమావేశంలో నివృత్తి చేసినట్లు మంత్రి తెలిపారు. మంచి ప్రాసెసింగ్ చేసిన చేపల ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, దీని ద్వారా మత్స్యకారులకు అధిక లాభాలు చేకూరుతాయని చెప్పారు. సాగర్ డిఫెన్స్ కంపెనీ కొంత భూమినే కోరిందని, మిగిలిన ప్రాంతం మత్స్యకారుల ప్రయోజనాలకే వినియోగిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో వైసీపీ నేతలు ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నారని మంత్రి విమర్శించారు. పరిశ్రమలు రావడం వల్ల యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గత పాలనలో పరిశ్రమలు వెనక్కి వెళ్లిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో పరిశ్రమలు తిరిగి వస్తున్నాయన్నారు.

**మత్స్యకారులకు చంద్రబాబు కానుక..**

ఎమ్మెల్యే వెంకటకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. ఫిషింగ్ హార్బర్‌లు.. మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన గొప్ప కానుక అని అన్నారు. హార్బర్‌లకు అనుసంధానంగా పరిశ్రమలు రావాలని ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన అని తెలిపారు. సాగర్ డిఫెన్స్ ప్రాజెక్ట్‌ను తీసుకువచ్చినందుకు చంద్రబాబు, నారా లోకేశ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఉద్దేశం లేదు..**

ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ.. కృష్ణపట్నం పోర్టుకు ప్రత్యామ్నాయంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ఏర్పడిందని, దీనికి అనుబంధంగా అనేక పరిశ్రమలు రానున్నాయని చెప్పారు. త్వరలోనే ఈ హార్బర్ పూర్తిస్థాయిలో మత్స్యకారులకు అందుబాటులోకి రానుందని తెలిపారు. వైసీపీ ఆరోపిస్తున్నట్లు హార్బర్‌ను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ఉద్దేశం లేదని స్పష్టం చేశారు. మత్స్యకారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, వారికి న్యాయం జరిగేలా చూస్తామని నాయకులు హామీ ఇచ్చారు.

## ఐ. హెచ్‌ఆర్‌ఎఫ్ ఆర్టిఐ పబ్లిక్ రిలేషన్ నల్గొండ జిల్లా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన సి. ఉపేందర్




**క్రైమ్ కౌంటర్ న్యూస్ : హైదరాబాద్** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఆర్టిఐ పబ్లిక్ రిలేషన్ నల్గొండ జిల్లా చైర్మన్ గా నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందినలిచిలుకూరి ఉపేందర్ గారు లిఎంపికైనట్లు అనంతరంలిహైదరాబాద్ లోని ఐ హెచ్‌ఆర్‌ఎఫ్ కార్యాలయంలోలిపదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందనిలిఅనంతరం ఆయన మాట్లాడుతూ సమాచార చట్టం ద్వారా ప్రజల సమస్యలపై సమాచారము సేకరించి న్యాయ సహాయం అందిస్తామని మానవ హక్కుల అవగాహన సదస్సులు నిర్వహిస్తామని భారతదేశ పౌరులకు రాజ్యాంగబద్ధంగా ఉన్నటువంటి చట్టాలను అవగాహన కల్పిస్తూ మానవ హక్కుల సమస్యలపై న్యాయ పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు

## దివ్యాంగ శక్తి పథకం ప్రారంభానికి సర్వం సిద్ధం

అనంతరం దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఆత్మీయ విందు ఇవ్వనున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని ఎమ్మెల్యేలు ప్రారంభించనున్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులతో కలిసి వారు ప్రయాణించనున్నారు. ఆ తర్వాత దివ్యాంగులతో కలిసి ప్రజా ప్రతినిధులు భోజనం చేయనున్నారు.

**ఉగాది కానుకగా..**

రాష్ట్రంలోని 11.16 లక్షల మంది దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం ఉగాది కానుకగా ఈ పథకాన్ని ప్రారంభించనుంది. ఈ దివ్యాంగ శక్తి పథకం ద్వారా 12.76 లక్షల మంది దివ్యాంగులతోపాటు వారి వెంట వచ్చే సహాయకులకు లబ్ధి చేకూరనుంది. ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు సహాయకులుగా వచ్చే వారికి 50 శాతం టిక్కెట్ రాయితీని ఈ పథకం ద్వారా కల్పించనుంది.

**స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులు..**

40 శాతం వైకల్యం దాటిన దివ్యాంగులకు ఈ పథకం వర్తించనుంది. 4 నుంచి 21 వర్గాల దివ్యాంగులకు ఈ 'దివ్యాంగ శక్తి' పథకాన్ని ప్రభుత్వం విస్తరించింది. ఈ పథకం అమలు కోసం ఏడాదికి రూ.207 కోట్లను ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించనుంది. స్త్రీ శక్తి బస్సుల్లో దివ్యాంగులకు ఉచితంగా ప్రయాణించే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించింది.

**స్త్రీ శక్తి పథకం ద్వారా..**

ఇప్పటికే స్త్రీ శక్తి పథకం ద్వారా 52 కోట్లకు పైగా మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.1,826 కోట్లకుపైగా ఖర్చును ప్రభుత్వం భరిస్తుంది. డిసెంబర్ 3వ తేదీ దివ్యాంగుల దినోత్సవం. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్య పథకాన్ని చేపట్టనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉగాది పండగకు ఒక రోజు ముందు ఈ దివ్యాంగ శక్తి పథకాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించనుంది.

## మరో రెండు నౌకలు

కంటైనర్లను వాడినార్ వద్ద చిన్న నౌకల్లోకి మార్చి, అక్కడి నుండి దేశంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేయనున్నారు. గత కొన్ని వారాలుగా గ్యాస్ సరఫరాలో ఏర్పడిన అంతరాయం వల్ల బ్లాక్ మార్కెట్ ధరలు పెరిగాయనే ఆందోళనలు ఉన్నాయి. ఈ నౌకల రాక మార్కెట్‌ను స్థిరీకరించే అవకాశం ఉంది. రాబోయే రోజుల్లో గ్యాస్ సరఫరా వేగవంతం అయ్యే అవకాశం ఉంది.

## ఇరాన్ యుద్ధం..

విశ్రాంత యూఎస్ ఆర్మీ కల్నల్ డగ్లస్ మాక్‌గ్రెగర్ కూడా అభిప్రాయ పడ్డారు. ఈ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడటానికి భారతదేశం వైపు చూడాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు బహిరంగంగా సలహా ఇచ్చారు. అమెరికా క్షిపణి నిల్వలు తరిగిపోతున్నాయని, మరోవైపు చమురు సంక్షోభం పెరుగుతోందని, వీటిని నివారించడానికి దౌత్యపరమైన నిష్క్రమణే ఏకైక మార్గమని మాక్‌గ్రెగర్ హెచ్చరించారు. 'యుద్ధం ఆగాలంటే.. అధ్యక్షుడు ట్రంప్, ప్రధాని మోదీకి ఫోన్ చేయాలి' అని సూచించారు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే తెనాలి






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలను ప్రతి రైతుకూ చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అనుసరిస్తున్న పంచసూత్రాలపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం కోసం తాడికొండ మండలం కంతేరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి రైతులకు కరపత్రాలు అందజేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ సందర్భంగా
నీటి భద్రత ,డిమాండ్ ఆధారిత సాగు ,సాంకేతిక వ్యవసాయ వినియోగం ,ఆహార శుద్ధి పరిశ్రమల విస్తరణ ,రైతులకు ఆర్థిక సాయం తదితర అంశాలను రైతులకు వివరించారు. ఇటీవలె విడుదలైన అన్నదాత-సుఖీభవ నిధులు అకౌంట్లలో జమైనవా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించండి,!!



**పెద్దవడుగూరు,మార్చి. 17 క్రైమ్ కౌంటర్ న్యూస్ సిరాము రిపోర్టర్** మండల కేంద్రమైన పెద్దవడుగూరు లోని వంక వీధికి సంబంధించి ఆంజనేయ స్వామి గుడి దగ్గర డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది గ్రామ ప్రజలు తిరగాలంటే చాలా ఇబ్బందిగా ఉంది కావున డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఇవన్నీ కూడా పరిష్కరించాల్సిందిగా కోరుతున్నాము, అనంతరం విద్యుత్తు పేర్లకు ముల్లకంప గుంపుగా ఉండడంతో సమస్య ఉందని తెలియజేశారు.

## పుట్టినరోజు పండగే అందరికీ



**బిక్కవోలు క్రైం కౌంటర్ మార్చి 17** అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామానికి చెందిన సత్తి గంగిరెడ్డి విజయభారతి దంపతుల కుమార్తె "హేమశ్రీ "పుట్టినరోజు (మార్చి 14)సందర్భంగా ఈ రోజు మార్చి 16సోమవారం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మూడు పూటలా అన్నదానం జరిపించి వారి ఆకలి తీర్చారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని హేమశ్రీ ని ఆశీర్వదించారు.

తమ ఇంట మహాలక్ష్మి "హేమశ్రీ "పుట్టినరోజు అందరికీ ఆనందంగా ఉండే రోజులా ఉండాలని గంగిరెడ్డి విజయభారతి దంపతులు ఇక్కడి నిరుపేద ల ఆకలి తీర్చి వారికి సాయంగా నిలిచారాని ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి చెబుతూ హేమశ్రీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు ఆశీస్సులు అందజేసారు.

పదిమంది ఆకలి తీర్చాలంటే మంచి మనసు ఉండాలని తమతో పాటు అందరూ సంతోషంగా ఉండాలని కోరుకొనే మనసు కొందరికే ఉంటుందని అటువంటి మనసు ఉన్న హేమశ్రీ ఎంతో అభివృద్ధి చెంది మంచి జీవితం పొందాలని వృద్ధులు ఆశీర్వదించా.రు.

## డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** బెల్లంకొండ మండలం చంద్రాజుపాలెం గ్రామంలో మంగళవారం సత్తనపల్లి డిఎస్పి మేదరమెట్ల హనుమంతరావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు . ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి అన్ని పరిసరాలను పరిశీలించారు . డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం ఉండాలని, ఎలాంటి మరణాయుధాలు ఉండకూడదని, గొడవలకు తావివ్వరాదని, అసంఘిక కార్యక్రమాలు చేపట్టినట్టయితే కఠినంగా చర్యలు ఉంటాయని తెలియజేశారు. అందరూ కలిసిమెలిసి ఐకమత్యంగా ఉండాలని హితవు పలికారు. రాబోయే పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎవరైనా అల్లర్లు సృష్టించాలని చూస్తే వదిలేది లేదని కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సిఐలు సురేష్, అచ్చయ్య, పోలూరి శ్రీనివాసరావు , బెల్లంకొండ ఎస్సై గోపి, సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామానికి చెందిన గుంజ గంగారావు పోలీసులను గౌరవిస్తూ అల్పాహారం ఏర్పాటు చేశారు.

క్రైం కౌంటర్
గుంటూరు

# ఎంపీ లావు,ఎమ్మెల్యే కన్నా లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేసిన పీఎం శ్రీ కేంద్రియ ప్రిన్సిపల్ జగదీష్ గుప్తా

## సత్తెనపల్లి లో ఇప్పుడు పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయంలో ఇంటర్మీడియట్ తరగతి (సైన్స్) ప్రారంభం

## నిరంతర ప్రగతికి మరో కొత్త అధ్యాయం





**సత్తెనపల్లి:** పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా ఎంపీ, ఎమ్మెల్యే లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పీఎం శ్రీ కేంద్రియ విద్యాలయ సత్తెనపల్లి విద్యా రంగంలో నిరంతరం అభివృద్ధి సాధిస్తూ ఒక కొత్త గుర్తింపును ఏర్పరుచుకుంటోంది.

ఇటీవల పాఠశాలలో ఒక ముఖ్యమైన సాధనగా, స్థానిక పార్లమెంట్ సభ్యులు శ్రీ కృష్ణదేవరాయలు (ఎంపీ) మరియు స్థానిక ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ అహర్నిశ కృషి, సహకారంతో ఇప్పుడు పాఠశాలలో ఇంటర్మీడియట్ (11వ) తరగతి (సైన్స్) ప్రారంభం చేయబడుతోంది. ఈ సందర్భంగా




ఈ ప్రాంత విద్యార్థులకు ఎంతో ముఖ్యమైన మరియు అభినందనీయమైన విషయం. దీని ద్వారా విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ ప్రాంతంలోనే మెరుగైన విద్యా అవకాశాలను పొందగలుగుతారు.

అలాగే, 3వ, 4వ మరియు 5వ తరగతుల్లో డబుల్ సెక్షన్లు ప్రారంభించబడ్డాయి. ఈ చర్యతో మరింత మంది విద్యార్థులకు నాణ్యమైన మరియు సులభమైన విద్య అందుబాటులోకి వస్తుంది.

ఈ విజయానికి గాను ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు కు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగదీష్ గుప్తా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

పాఠశాల యొక్క ఈ నిరంతర అభివృద్ధి, కేంద్రియ విద్యాలయ సత్తెనపల్లి రోజురోజుకు కొత్త విజయ శిఖరాలను అధిరోహిస్తున్నదని స్పష్టం చేస్తోంది. విద్య, శిస్తు మరియు సమగ్ర అభివృద్ధి రంగాల్లో ఈ పాఠశాల ఎప్పటికప్పుడు ప్రతిభను చాటుకుంటూ భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకుంటుందని విశ్వాసం వ్యక్తమవుతోంది అని అన్నారు..

# తల్లిని మించిన దైవం లేదు



**బిక్కవోలు క్రైం కౌంటర్ మార్చి 17.** బిక్కవోలు మండలం బిక్కవోలు గ్రామస్తులు కీర్తి శేషులు సతివాడ అప్పారావు వారి భార్య స్వర్గీయ వెంకట లక్ష్మి వర్ధంతి సందర్భంగా ఈ రోజు మంగళవారం వారి కుమారుడు పాపారావు బలభద్రపురం కె అర్ కె సంక్షేమ చారిటి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు మూడు పూటలా అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదానం లో పాల్గొని ఆకలి తీర్చుకొన్న వృద్ధులు అన్నదాత సుఖీభవ అని స్వర్గీయ వెంకట లక్ష్మి ఆత్మ శాంతి కోసం ప్రార్ధన చేశారు. ఈ లోకంలో నవ మాసాలు కడుపులో బిడ్డను జాగర్తగా పెంచి తన రక్తం పంచి ఇచ్చిన తల్లిని మించిన దైవం లేదు. తాను చావు అంచుల చివరి వరకూ వెళ్లి కూడా తన బిడ్డ క్షేమం కోసం చూసే మాతృమూర్తి ఋణం ఏమి చేసినా తీరనిది అని కె అర్ కె ట్రస్ట్ చైర్మన్ కర్రి రామ కృష్ణా రెడ్డి తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించి ఆమె ఆత్మశాంతి కోసం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ వెంకట లక్ష్మి ఆత్మ శాంతి కోరుతూ ట్రస్ట్ కార్యాలయంలో సంతాప సభ నిర్వహించి ఆమెకు నివాళులు అర్పించారు. తల్లి పై ప్రేమతో ప్రతీ సంవత్సరం విడవకుండా ఆమె జ్ఞాపకార్ధం అన్నదానం నిర్వహించి నిరుపేదల కడుపు నింపుతున్న కుమారుడు పాపారావు ను ట్రస్ట్ కార్యవర్గం అభినందించారు.





సత్తనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలోని గ్రామీణ గ్రంథాలయాన్ని గత కొంతకాలంగా మూసివేసి ఉన్నారు, గ్రంథాలయంలోని పుస్తకాలు మరియు ఫర్నిచర్ నిరూప యోగంగా ఉన్నాయి గ్రంథాలయాన్ని మూసివేసి ఉండటంతో చుట్టుపక్కల గ్రామాలలోని విద్యార్థులు మరియు నిరుద్యోగులు గతంలో గ్రంథాలయంలో సభ్యత్వం కలిగి ఉన్నవారు పాఠకులు ప్రతిరోజు వచ్చి నిరాశగా వెళ్తున్నారు నిరుద్యోగులు ఉగాది కానుకగా కూటమి ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్న సందర్భంగా నిరుద్యోగ అభ్యర్థులు, చుట్టుపక్కల పాఠశాలల విద్యార్థులు గ్రామంలోని పాఠకులు దృష్టిలో ఉంచుకొని గతంలో లాగే తమకు గ్రంథాలయ సేవలు అందించాలని మండలంలోని యువత విజ్ఞాన వికాసానికి తోడ్పడాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష



**బాపట్ల, మార్చి 17 (క్రైమ్ కౌంటర్):** మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఐపీఎస్ హెచ్చరించారు. బాపట్ల జిల్లా చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఫోక్సో కేసులో నిందితుడికి ఒంగోలు ప్రత్యేకపోక్సో కోర్టు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 5,000 జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు వెలువరించింది. కేసు వివరాల ప్రకారం, వేటపాలెం మండలం జంగిలి కోటేశ్వరరావు కాలనీకి చెందిన 7 ఏళ్ల మైనర్ బాలికపై అదే కాలనీకి చెందిన బిట్ల ఏ పిట్ల సూరిబాబు (45) అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీరాల రూరల్ పోలీసులు 2025లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు బాధితురాలు, ఫిర్యాదుదారు మరియు ఇతర సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, భౌతిక ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం ఒంగోలు స్పెషల్ ఫోక్సో కోర్టులో విచారణ జరగగా, న్యాయమూర్తి కె. శైలజ గారు సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్ష విధించారు. అలాగే బాధిత మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 75,000 పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసును వేగంగా దర్యాప్తు చేసి, నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ గొట్టిపాటి శ్రీనివాసరావును జిల్లా ఎస్పీ అభినందించారు.

# అల్ట్రాటెక్ యజమాన్యం 1948 చట్టం (3- 5 )సెక్షన్ ప్రకారం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలి ఐ హెచ్ఆర్ఎఫ్




**క్రైమ్ కౌంటర్ న్యూస్: కొలిమిగుండ్ల** మండల కేంద్రంలోని పెట్ని కోట అల్ట్రాటెక్ పరిశ్రమ లో నిత్యం 12 గంటలు శ్రమించి కష్టపడుతూ పనులు చేస్తున్న కార్మికులకు చట్టం 1948 (సెక్షన్ 3– 5) ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ నేషనల్ వైస్ చైర్మన్ ఆర్ కె .కంబగిరి స్వామి అన్నారు అనంతరం ఆయన మంగళవారం కొలిమిగుండ్లలోని ఐ హెచ్ఆర్ఎఫ్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో నిత్యం 12 గంటలు చెమటోడ్చి కష్టపడుతు పనులు చేస్తున్న కార్మికులకు పనికి తగ్గ వేతనాలు కల్పించాలని లేబర్ ఆక్ట్ 1948 ( సెక్షన్ 3– 5) ప్రకారం అమల్లో ఉందని వేతనాలను వేతనాల కోడ్ ్ర్పవ జశీసవ శీఅ ఖుస్త్రవం.(2019) వేతనాల చెల్లింపు. కనీస వేతనాలు బోనస్ పనిగంటలను నియంత్రిస్తుందని అదేవిధంగా కార్మికులకు భద్రత కల్పించాలని యజమానియపు దోపిడిని అరికట్టడం పని చేసే ప్రదేశంలో వివక్షను నిరోధిస్తుందని కార్మికులకు సరైన వేతనం పనిగంటలు తగ్గింపు కార్మికుల భద్రత పరిరక్షణ పరిశ్రమ బాధ్యతే అని తక్షణమే అల్ట్రాటెక్ యజమాన్యం స్పందించి లేబర్ చట్టం పరిగణంలో తీసుకొని కార్మికులకు సరైనటువంటి కనీస వేతనాలు పని గంటల తగ్గింపు చేసి భద్రత పరిరక్షణ కల్పించాలని ఆయన అన్నారు

**ఎన్.టీ.అర్. జిల్లా విజయవాడ:::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:**:::నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు బాసటగా అంతిమ సహాయ సహకార సంఘం ప్రస్తుతం బ్రాహ్మణులుకి జీవన భృతి లేక చాలామంది నిరుపేద బ్రతుకులు వెళబుచ్చుతూ,పోటీ పడలేక నిస్సహాయస్థితిలో వ్యవసాయ పనులకు, కూలి పనులకు వెళ్ళలేక వివిధ దేవాలయాలలోను,ప్రయివేట్ కార్యాలయాలలోనూ చాలిచాలని జీతాలతోనూ ఉమ్మడి కుటుంబాలతోనూ దిన,దినం కుటుంబ పోషణ కరువై నిస్సహాయ స్థితిలో వున్న నిరుపేద బ్రాహ్మణులకు తమవంతుగా అంతిమ దహన సంస్కారం నిర్వహించుటకు గాను 10,000రూపాయలు ఆర్ధిక సహాయం మరియు 5000రూపాయలు క్రతువు నిమిత్తముగా అగు ద్రవ్యములను అందిచాలనే ద్రుడ సంకల్పముతో ఏలేశ్వరపు జగన్మోహన్ రాజు,పులుపుల సుబ్బరాయ శర్మ తమ సంపాదన లో కొంతభాగాన్ని అందిస్తూ,పేద కుటుంబాలకు బాసటగానిలబడి తమవంతుగా నిరుపేద బ్రాహ్మణ సేవ చేస్తూ ముందుకు తీసుకు వెళుతున్నారని,2024 వ సంవత్సరంలో వచ్చిన తుఫాను కారణముగా కుల,మతాలకు అతీతంగా 1000 మందికి పైగా తమ వంతు సహాయం అందించి అందరి మన్ననలను పొందుతూన్నారని,ఇప్పటి వరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికి 1800 నిరుపేద బ్రాహ్మణ కుటుంబాలకు అంతిమ సంస్కార సహాయ సంఘం ద్వారా 15,000 రూపాయలు ధన,వస్తు రూపంగా అందిచామని,బెంగుళూరు లో కూడా 2 కుటుంబాల ప్రజలకు సహాయం చేసామని,భవిష్యత్ లో సంస్థని మరింత విస్తరించే విధముగా కార్యాచరణకు విస్తృత చర్యలు చేపడుతున్నామని ప్రధాన కార్యదర్శి పులుపుల సత్య సాయి శర్మ తెలియచేసారు



# చీరాలలో గోమాత తరలింపు యత్నం - స్థానికుల్లో ఆందోళన






**చీరాల, మార్చి 17 (క్రైమ్ కౌంటర్):** చీరాల పట్టణంలోని వేణుగోపాల్ స్వామి ఆలయం వెనుక భాగంలో గోమాతను అనుమానాస్పదంగా వ్యాన్‌లో ఎక్కించి తీసుకెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది. స్థానిక గోభక్తులు, గోపరిరక్షకులు గమనించి వెంటనే ఆ వ్యక్తులను ఆపేందుకు ప్రయత్నించారు. గోమాతను ఎక్కడికి తీసుకెళ్తున్నారని ప్రశ్నించగా సరైన సమాధానం ఇవ్వకపోవడంతో అనుమానం వ్యక్తమైంది. ఈ క్రమంలో 112 పోలీస్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకునేలోపే, వ్యాన్‌తో వచ్చిన వ్యక్తులు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. అయితే, వ్యాన్ నంబర్ డిస్ప్లేలో స్పష్టంగా కనిపించినట్లు గోభక్తులు తెలిపారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, గోమాతలను అక్రమంగా తరలించే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చీరాల గోపరిరక్షణ సమితి అధికారులను కోరింది. చట్టంపై తమకు నమ్మకం ఉందని వారు పేర్కొన్నారు.

# చీరాలలో మధ్యాహ్న భోజన పథకంపై ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



**చీరాల,మార్చి 17 (క్రైమ్ కౌంటర్):** చీరాల పట్టణంలోని ఎన్ ఆర్ పి యం బాయ్స్ హైస్కూల్లో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్థానిక ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజనం రుచికరంగా మరియు నాణ్యతతో ఉన్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం పాఠశాలలో సక్రమంగా అమలు అవుతున్నందుకు హెడ్మాస్టర్ సాల్మన్ రాజు మరియు ఉపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించారు

# కలెక్టర్,జెసిలను కలిసిన ఎం ఎల్ ఏ ఇంటూరి భేటీ



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి లతో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం భేటీఅయ్యారు. నియోజకవర్గంలో రెవెన్యూ సిబ్బంది తగినంతమంది లేరని, విఆర్ఓ సహా పలు పోస్టులు ఖాళీగా ఉన్నాయనిఆయన వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఆ కారణంగా రెవిన్యూ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. ముఖ్యంగా భూములకు సంబంధించి అనేక ఫైల్స్ పెండింగ్ లో ఉన్నాయని వివరించారు. వీలైనంత త్వరగా రెవిన్యూ శాఖలో ఖాళీలను భర్తీచేయాలని ఆయన కోరారు. నియోజవర్గంలో పలు అభివృద్ధి పనులను గురించి వారితో చర్చించారు. కందుకూరు సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ చర్చలలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఎమ్మెల్యే ప్రవీణ్

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తోందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.

నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రన్న నాయకత్వంలో దివ్యాంగుల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడానికి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు.

సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్, పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఉచిత ప్రయాణం వర్తించనుందని వెల్లడించారు.

ఈ పథకాన్ని మార్చి 18న ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారని తెలిపారు.

గత ఏడాది డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఇచ్చిన హామీని కేవలం రెండు నెలల్లోనే అమలు చేయడం ముఖ్యమంత్రి కట్టుబాటుకు నిదర్శనమన్నారు.

ప్రస్తుతం కొన్ని బస్సుల్లో 50 శాతం రాయితీ మాత్రమే ఉన్నప్పటికీ, ఇప్పుడు చాలా సేవల్లో పూర్తిస్థాయి ఉచిత ప్రయాణం అందించడం ద్వారా దివ్యాంగులకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు.

మిగిలిన నాన్‌స్టాప్, సప్తగిరి, అల్ట్రా డీలక్స్, అంతర్రాష్ట్ర సర్వీసుల్లో ఇప్పటికే ఉన్న రాయితీలు కొనసాగుతాయని చెప్పారు.

రాష్ట్రంలో సుమారు 11 లక్షల మంది దివ్యాంగులు ఉన్నప్పటికీ, అందులో కేవలం 2 లక్షల మంది మాత్రమే పాస్ వినియోగించుకుంటున్నారని, తాజా నిర్ణయంతో మరింత మంది ఈ సదుపాయం పొందగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.

కూటమి ప్రభుత్వం మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, గతంలో ప్రత్యేక రుణాలు, పింఛన్లు, ఉపాధి అవకాశాలు కల్పించిందని గుర్తుచేశారు.

దివ్యాంగుల పింఛన్లు గణనీయంగా పెంచి వారి జీవన ప్రమాణాలను



మెరుగుపరిచిన ఘనత కూడా టీడీపీదేనని అన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దివ్యాంగుల పింఛన్‌ను రూ.3,000 నుంచి రూ.6,000కు పెంచడం ద్వారా వారికి మరింత భరోసా కల్పించిందని తెలిపారు.

మహిళా శిశు సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధుల కోసం భారీగా బడ్జెట్ కేటాయింపులు చేయడం ప్రభుత్వం నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు.

గత ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలను పట్టించుకోలేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ, వారికి సమాన అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.

# రైతన్నా మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఏటుకూరి బ్రహ్మయ్య





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలం పెదకూరపాడు గ్రామంలో రైతన్న మీకోసం వారోత్సవ కార్యక్రమం రెండవ రోజు లో భాగంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయడం, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, రైతన్నకు ప్రభుత్వ చేయూత అను ఐదు అంశాలపై రైతులకు అవగాహన కల్పించి కరపత్రాలు ఏవో కృష్ణయ్య మండల తెదేపా అధ్యక్షులు ఎటుకూరి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేశారు .అననుకూల వాతావరణ పరిస్థితులు (ఎల్ నినో )ఎదుర్కొనుటకు డ్రాట్ ప్రూఫ్ మోడల్, హాఫ్ మూన్ మోడల్, విత్తన గుళికలు వాడుట, ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ వంటి ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంభించుట, రైతు యాప్ డౌన్లోడ్ చేయుట, తదితర అంశాలు రైతులకు కృష్ణయ్య బ్రహ్మయ్య వివరించారు. రబీ ఇ పంట ఇ కె వై సి చేయించారుఅన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నగదు జమ,కనీస మద్దతు ధరలకు పంట ఉత్పత్తులు అమ్ముకొనుట, ఫార్మర్ ఐ డి వంటి అంశాలపై అవగాహన కల్పించడం అయినది. శనగ, కంది కనీస మద్దతు ధరకు అమ్మదలసిన రైతులు స్థానిక రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపిపి గల్లా బాబురావు,వడ్లమూడి అప్పారావు(సాగు నీటి సంఘాల చైర్మన్ ), పల్నాడు జిల్లా తెదేపా ఉప అధ్యక్షురాలు షేక్ ముంతాజ్, రైతు సంఘం నాయకులు బాష్యం ఆంజనేయులు ,వ్యవసాయ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతు సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో నెట్వర్క్ సమస్యలకు స్వస్తి.

**ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు చేసిన కృషితో లభించిన పరిష్కారం**

**మొబైల్ నెట్వర్క్ టవర్ల ఏర్పాట్లకు ఆమోదం.**

**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** మొబైల్ నెట్వర్క్ ల విషయంలో పల్నాడులో ఎదురవుతున్న సమస్యను పరిష్కరించాలని నరసరావుపేట ఎంపీ కృష్ణదేవరాయలు చేసిన కృషి ఫలితంగా కొత్త టవర్లను ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది.కొత్త టవర్లు నిర్మిస్తున్నట్లు,ప్రస్తుతం ఉన్నచోట అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపరిచేందుకు ఆదేశాలు ఇచ్చినట్లు సంబంధిత కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ద్వారా ఉత్తర్వులు జారీ అయ్యాయి.డిజిటల్ భారత్ నిధి (డిబిఎన్) క్రింద అమలవుతున్న 4జి శాచురేషన్ ప్రాజెక్ట్ ద్వారా బిఎస్ఎన్ఎల్ ద్వారా గుర్తించిన గ్రామాల్లో 19 టవర్లను మంజూరు చేసి 2026 డిసెంబర్ నాటికి కొత్త టవర్లను ఏర్పాటు చేసి సేవలు ప్రారంభించాల్సిందిగా ఆదేశాలు జారీఅయ్యాయి. అందులో దుర్గి మండలంలో మించలమాపాడు,
కాకిరాల, కొలగుట్ల–బోటుకులపాయ, మల్లికార్జున చెంచుగూడెం,
కొలగుట్ల (పి వి టి జి ), ముటుకూరు,
కొలగుట్ల. వెల్దుర్తి మండలంలో.. దావుపల్లి గ్రామం, పిచ్చయ్యబావి తండా
శ్రీగిరిపాడు–కుంకుడు చెట్టు పేట, చిన్నపర్లపాయ,
జండా పెంట, ఉప్పలపాడు,
ఉప్పలపాడు (పి వి టి జి ), మాచర్ల మండలంలో.. అమాని జమ్మల మడక–జయంతి నగర్, లచంభావి,
పాసేముల (కొత్తూరు తండా) రెంటచింతల మండలంలో మంచికల్లు ఎస్టీ కాలనీ, పిడుగురాళ్ల మండలంలో
కొండమోడు ఉన్నాయి. అదనంగా,ఇండస్ టవర్స్ సహకారంతో ప్రైవేట్ టెలికాం సంస్థలు కూడా పలు గ్రామాల వద్ద టవర్ల నిర్మాణానికి ముందుకు వస్తున్నాయి అయితే కొన్ని ప్రాంతాల్లో రైట్ ఆఫ్ వే సమస్యలు (ఆర్ఓడబ్ల్యూ)టవర్స్ నిర్మాణంలో స్థానికంగా ఎదురయ్యే భూసేకరణ,పరిహారం, స్థానిక ప్రతిఘటన, పర్యావరణ అనుమతులువంటివి పరిష్కారం చేసుకొని ఇండస్ టవర్స్ వారి సహకారంతో 36 చోట్ల టవర్స్ ఏర్పాటు చేసుకోవచ్చని ఎంపీ కృష్ణ దేవరాయలుకి కేంద్ర మంత్రి పెమ్మశాని చంద్రశేఖర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



అందులో
వెల్దుర్తి మండలంలో గుండ్లపాడు,
బంగారుపెంట, గొట్టిపల్లా చెంచు కాలనీ, రాచమల్లపాడు, సిరిగిరిపాడు,
మాచెర్ల మండలంలో వీరాంజినేయపురం చెంచు కాలనీ,కొత్తపల్లి చెంచు కాలనీ,
పోలేపల్లి, తల్లాపల్లి, తుమ్రుకోట,మల్లవరం, పసర్లపాడు, కంబంపాడు, కొత్తపల్లి
కారంపూడి మండలంలో ఒప్పిచెర్ల, కారంపూడి ఎన్ఎస్పి కాలనీ,రెంటచింతల మండలంలో రెంటచింతల,
సత్తెనపల్లి మండలంలో పాకలపాడు, అబ్బూరు,భృగుబండ
పెదకూరపాడు మండలంలో పాటిబండ్ల,లగడపాడు
క్రోసూరు మండలంలో అందుకూరు, అచ్చంపేట మండలంలో కస్తాల,
రాజుపాలెం మండలంలో పెద నెమలిపురి పిడుగురాళ్ల మండలంలో జూలకల్లు,గుత్తికొండ మాచవరం మండలంలో వీరాపురం, తుమ్మలచెరువు, పిన్నెల్లి,మోర్జంపాడు, కొత్తగనేసునిపాడు దాచేపల్లి మండలంలో అంబాపురం, గామాలపాడు గ్రామాలలో టవర్లను త్వరగా ఏర్పాటు చేసి పల్నాడు లోని ప్రజలకు నెట్వర్క్ సమస్యను పరిష్కారం చేస్తామని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వానికి, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

క్రైం కౌంటర్ ప్రకాశం
బుధవారం 18 మార్చి 2026

# గంజాయి 19 కిలోలు స్వాధీనం వ్యక్తి అరెస్ట్



**గుడ్లూరు క్రైం కౌంటర్ ప్రతినిధి**,మండలంలో గంజాయి అక్రమ రవాణా కేసును పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో 19 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని ఒక నిందితుడిని అరెస్ట్ చేశామని డీఎస్పీ బాలసుబ్రమణ్యం తెలిపారు.

# మెనూ పాటించాలి! ఎంఎల్ఏ ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్** ,మండలం లోని మాచవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులు, సౌకర్యాలు నిశితంగా పరిశీలించారు. మినరల్ వాటర్ ప్లాంట్ సామర్థ్యం, మెనూ అమలు, బియ్యం ఇతర స్టాక్ వివరాలను గమనించారు. విద్యార్థులతో మాట్లాడి, మధ్యాహ్న భోజనం సక్రమంగా పెడుతున్నారా లేదా, రుచి , నాణ్యత ఎలా ఉంటుందని అడిగి తెలుసుకున్నారు. నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి 10వ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. పరీక్షలు బాగా రాస్తున్నారా అని అడుగుతూ వారికి ఆల్ ద బెస్ట్ చెప్పారు. అనంతరం ఆయన. ఇన్చార్జ్ హెచ్ఎం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు. పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అలాగే స్కూల్ భవనం స్లాబ్ అక్కడక్కడా దెబ్బతిని ఉండడాన్ని గమనించి, వెంటనే పరమతులు చేయిస్తానని హామీ ఇచ్చారు.ఆయన వెంట కందుకూరు మండల టిడిపి మాజీ అధ్యక్షులు నార్నే రోశయ్య, స్థానిక నాయకులు చిరంజీవి రెడ్డి ఉన్నారు.

# ఈ నెల 29న జరిగె జిల్లాస్థాయి తైక్వాండో బెల్ట్ టెస్టింగ్ పోటీల పోస్టర్ ను ఆవిష్కరించిన డాక్టర్ చల్లా.



ఆలమూరు:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం దేవతికుల సంక్షేమ సంఘం భవనంలో నిర్వహించిన బెల్ట్ టెస్టింగ్
పోస్టర్లను ఆవిష్కరించిన మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐక్య కాపునాడు ట్రెజరర్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.
ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు, సీనియర్ మాస్టర్స్ లంకె వెంకటరెడ్డి, నార్గని సెంథిల్ కుమార్,మాస్టర్స్ కర్రి సత్తిబాబు, నిచ్చినకోళ్ళ సుబ్రహ్మణ్యం, ఆకుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో ఆలమూరు శ్రీకృష్ణ దేవరాయ కాపు సంఘం సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబా, ఆంధ్రప్రదేశ్ ఐక్య కాపునాడు ఆలమూరు మండలం ప్రెసిడెంట్ గొర్రిపూడి పెదకాపు,పంచాయితీ బోర్డు మెంబర్లు ఎలుగుబంటి బూరయ్య,ఎరుకొండ గణేష్,శ్రీ భట్టి విక్రమార్కేశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ చైర్మెన్ శ్రీపతి వీర్రాజు,ప్రముఖ వ్యాపారవేత్త వెత్సా శ్రీనివాసు,రావూరి శివ,గుబ్బల ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ కొరత లేదు - పుకార్లు నమ్మవద్దన్న బి.జే.పీ.నాయకుడు కోటప్రోలు కృష్ణ



**ఏలూరు జిల్లా ముదినేపల్లి::::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::** ముదినేపల్లి మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కైకలూరు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో ముదినేపల్లి లోని భారత్ గ్యాస్ ఏజెన్సీని సందర్శించి పూర్తి వివరాలు తెలుసుకొని మాట్లాడుతూ, అంతర్జాతీయ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్లకు కొరత ఏర్పడుతుందనే నిరాధార వదంతులు సోషల్ మీడియాలో వ్యాపిస్తున్నాయి. ప్రజలు వాటిని నమ్మవద్దని ప్రజా నాయకులు విజ్ఞప్తి చేశారని ఇలాంటి అవాస్తవాల వల్ల ఎలాంటి భయాందోళనలకు ప్రజలు గురికావాల్సిన అవసరం లేదని, గ్యాస్ సిలిండర్ల సరఫరా యథావిధిగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. గ్యాస్ అందుబాటులో ఉండదేమో అన్న భయంతో ప్రజలు ముందుగానే బుకింగ్స్ చేయడం వల్ల తాత్కాలికంగా కృత్రిమ ఒత్తిడి ఏర్పడిందని,కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గృహ వినియోగదారులతో పాటు హాస్పిటల్స్, హాస్టల్స్ వంటి సంస్థలకు ఎలాంటి అంతరాయం లేకుండా సరఫరా కొనసాగుతుందని , దేశవ్యాప్తంగా సాధారణంగా రోజుకు 50--60 లక్షల బుకింగ్స్ ఉండగా, ఇటీవల ఒక్కసారిగా అవి కోటి దాటడంతో ఒత్తిడి పెరిగిందని, ప్రస్తుతం బుకింగ్స్ సంఖ్య 70--80 లక్షల మధ్యకు తగ్గిందని, ఒకటి రెండు రోజుల్లో పరిస్థితి పూర్తిగా సాధారణ స్థితికి వస్తుందని,పెట్రోలు మరియు గ్యాస్ నిల్వలు దేశంలో సమృద్ధిగా ఉన్నాయని, హర్మూజ్ జలసంధి మార్గం ద్వారా భారత నౌకలు నిరాటంకంగా చేరుతున్నాయని, దేశీయంగా కూడా గ్యాస్ ఉత్పత్తి సుమారు 30% వరకు బి.జే.పీ.ప్రభుత్వ హయాంలో పెంచారని,ప్రతిపక్షాల విమర్శలపై స్పందిస్తూ--- గత 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో దేశంలో సుమారు 14 కోట్ల గ్యాస్ కనెక్షన్లు మాత్రమే ఉండగా, ప్రస్తుత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రభుత్వంలో అవి 33 కోట్లకు చేరుకున్నాయని గుర్తుచేశారు. అందులో 10.5 కోట్ల ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈమధ్య ప్రాచ్య యుద్ధం కారణంగా ప్రపంచంలోని అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, భారతదేశంలో అలాంటి పరిస్థితి లేదనిఅన్నారు. స్థానిక గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది మాట్లాడుతూ --- సాధారణంగా రోజుకు సుమారు 250 బుకింగ్స్ వస్తాయని ప్రతిరోజూ గ్యాస్ నిలువలు సరిపోతాయని, అయితే ప్రస్తుతం అసాధారణంగా అధిక బుకింగ్స్ రావడంతో ఒత్తిడి పెరిగిందన్నారు. ఈ రోజు 540 సిలిండర్లు అందుకున్నామని, వచ్చిన వెంటనే వినియోగదారులకు సరఫరా చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి,మండల ప్రధాన కార్యదర్శి కొల్లిపర నాగరాజు, జిల్లా ఎస్.సీ. మోర్చ ఉపాధ్యక్షులు మొవ్వ ఫణీంద్ర,మండల యువమోర్చా అధ్యక్షులు తలగడదీవి శివరామకృష్ణ,గ్యాస్ ఎజన్సీ సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయం అడిగిన మహిళలపై దాడులు..డ్రగ్స్ ఎంపీలకు రక్షణ - ఇదేనా కూటమి పాలన? జగ్గిరెడ్డి ఆగ్రహం

**టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాలి - లేకపోతే ప్రజా ఆగ్రహం తప్పదు..అమలాపురంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీ నిరసన**






**కొత్తపేట క్రైం కౌంటర్** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కూటమి ప్రభుత్వ విధానాలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. తిరుపతి పుణ్యక్షేత్రంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు రాజీనామా చేయాలంటూ శాంతియుతంగా నిరసన చేపట్టిన మహిళా నాయకులపై పోలీసులు దాడులు చేసి, తప్పుడు కేసులు పెట్టి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి అవమానకరమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అమలాపురం సమీపంలోని ఈదరపల్లి బ్రిడ్జ్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు గుప్పించారు.తిరుమల తిరుపతి వంటి పవిత్రక్షేత్ర గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు వివాదాస్పద వ్యవహారాల్లో చిక్కుకోవడం అత్యంత సిగ్గుచేటు అని జగ్గిరెడ్డి విమర్శించారు. మహిళలు శాంతియుతంగా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినా వారిపై పోలీసులతో దాడులు చేయించడం, తప్పుడు కేసులు నమోదు చేయించడం కూటమి ప్రభుత్వ దుర్మార్గ పాలనకు స్పష్టమైన ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. వెంటనే బీఆర్ నాయుడును పదవి నుంచి తప్పించాలని, లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.ఇక మరోవైపు హైదరాబాద్ సమీపంలోని మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో ఇటీవల జరిగిన పోలీసుల దాడిలో ఎలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ డ్రగ్స్ వాడినట్టు పరీక్షల్లో తేలిన ఘటనను కూడా జగ్గిరెడ్డి తీవ్రంగా ప్రస్తావించారు. డ్రగ్స్ ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీలను కాపాడుతూ, మరోవైపు మహిళలపై దాడులు చేయడం కూటమి ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. అధికారంలో ఉన్నవారి తప్పులను కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం యత్నిస్తున్నా ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఇటువంటి చర్యలు ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతను మరింత పెంచుతున్నాయని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు, ఎమ్మెల్సీలు , రాష్ట్ర కార్యదర్శులు, జజుజ మెంబర్లు, ూజుజ మెంబర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# పోలీసుల అత్యుత్సాహంతో బీటెక్ విద్యార్థి మృతి..

**రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్..**
**జిల్లా కలెక్టర్‌కు విన్నవించిన గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి**




**కృష్ణ జిల్లా,గన్నవరం,మార్చి 17 (బ్యూరో చీఫ్ సల్మాన్):కృష్ణాజిల్లా గన్నవరం మండలం,** ట్రాఫిక్ పోలీసుల అత్యుత్సాహం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుందని, బాధితుడి కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రూ. కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

గన్నవరం మండలం కేసరపల్లికి చెందిన పలగాని శివాజీ పెద్ద కుమారుడు పలగాని ప్రణయ్, కేఎల్ యూనివర్సిటీలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. తన తమ్ముడిని ట్యూషన్ కోసం బైక్ మీద పెదవుటపల్లికి తీసుకెళ్తుండగా, శ్రీనివాస్ హ్యాచరీస్ సమీపంలో తనిఖీలు చేస్తున్న పోలీసులు ఒక్కసారిగా బైక్ హ్యాండిల్ పట్టుకోవడంతో అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ప్రణయ్ అక్కడికక్కడే మృతి చెందగా, తమ్ముడి కాలు విరిగి ప్రస్తుతం విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

మృతుడి కుటుంబానికి ప్రభుత్వం నుండి రూ. కోటి ఆర్థిక సాయం అందించాలి. గాయపడిన తమ్ముడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి, ఆసుపత్రిలో ఉన్న చిన్న కుమారుడి వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలి. విచారణ జరిపి బాధ్యులైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ ఘటనపై సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఖండిస్తూ, తప్పు బాధితులదేనని పోలీసులు ప్రకటనలు చేయడాన్ని ఎలిజబెత్ రాణి తప్పుబట్టారు. ఒకవైపు కుటుంబం పుట్టెడు దుఃఖంలో ఉంటే, వారిని ఓదార్చాల్సింది పోయి బాధితులపైనే నిందలు వేయడం సరికాదు. పోలీసుల వైఖరిని ప్రత్యక్ష సాక్షులు తప్పుబడుతున్నారు. దీనిపై ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి," అని ఆమె కోరారు.జిల్లాలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడతామని ఆమె స్పష్టం చేశారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే శ్రావణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు తాడికొండ మండలం కంతేరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే గారు ప్రభుత్వం అందజేస్తున్న తల్లికి వందనం, స్కూల్ బ్యాగ్, బూట్లు, యూనిఫామ్ అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంటశాల ఆవరణ పరిశుభ్రతపై సిబ్బందిని ఆరా తీశారు. శుచి- శుభ్రత పాటిస్తూ విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తున్న నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని పాఠశాల సిబ్బంది ని ఆదేశించారు. అనంతరం మరుగుదొడ్లు పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని అపరిశుభ్రంగా ఉండడానికి వీలులేదని సిబ్బందికి తెలియజేసారు.

# బాపట్లలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరసన



**బాపట్ల, మార్చి 17 (క్రైమ్ కౌంటర్):** బాపట్ల జిల్లా కేంద్రం లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పై తీవ్ర విమర్శలు చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల టౌన్ ఫ్లైఓవర్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం సమీపంలో జరిగిన ఈ నిరసనలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ, చైర్మన్ బిఆర్ నాయుడు చేస్తున్న తప్పులను కప్పిపుచ్చుతోందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. చైర్మన్ బిఆర్ నాయుడిని తక్షణమే పదవి నుండి తొలగించి, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు మెరుగు నాగార్జున, బాపట్ల నియోజకవర్గ ఇంచార్జి కోన రఘుపతి, రేపల్లె నియోజకవర్గ ఇంచార్జి పీటా నాగ మోహన్ కృష్ణ, అద్దంకి నియోజకవర్గ ఇంచార్జి చింతలపూడి అశోక్ కుమార్, వేమూరు నియోజకవర్గ ఇంచార్జి వరకుటి అశోక్ బాబు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్యాస్ బండలు దింపే కూలీల కష్టాన్ని దోచుకుంటున్న ఓనర్లు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** గ్యాస్ కంపెనీలో గ్యాస్ బండలు ఎత్తటం దించటం అంటే ప్రాణాలతో చెలగాటమే. పొట్టకూటి కోసం రోజువారీ గ్యాస్ కూలీలు పడుతున్న శ్రమ వర్ణనతీతం. కూలి తక్కువ చాకిరి ఎక్కువ అనుక్షణం భయానకం ఎప్పుడు ఎక్కడ బండ లికై పేలుతుందో అనే భయంతో కూలీలు బ్రతుకు బండ లాగటానికి తప్పదు ఈ శ్రమ. నియోజకవర్గంలో గ్యాస్ బండలు దింపే కూలీల వేతనం పెంచాలని కూలీలు అంటున్నారు. 10 టైర్ల లారీకి 500 పాతిక గ్యాస్ బండలు ఉంటాయి. ఈ బండి మొత్తం భయం భయంతో 500 పాతిక నిండు సిలిండర్లు దించి మరలా కాలి సిలిండర్లు లారీ పైకెత్తితే ఇస్తుంది 2100 మాత్రమే. ఒక్కొక్క బండ 16, నుండి 15 కేజీలు కమర్షియల్ బండ అయితే 19 కేజీలు ఉంటుంది. ఈ సిలిండర్లు చాలా బరువు ఉంటాయి. ఈ పని చేసే వారి కష్టాన్ని చూస్తే ఎవరికైనా మనసు చెల్లించకుండా ఉండదు. కూలీల శ్రమ డేంజర్ తో కూడుకున్నది దీనిని ఓనర్లు గుర్తించట్లేదని కూలి పెంచడం లేదని గ్యాస్ కూలీలు వాపోతున్నారు. డిమాండ్ చేస్తే నోటికాడ కూడిపోతుందని ఎవరు మాటలాడ లేని పరిస్థితి కూలీలది. అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడరు నిబంధనలు ఉండవు డ్రెస్ కోడ్ లేదు ఇరి బాధ ఏందంటే కూలి పెంచమని దయచేసి మా కష్టాన్ని చూసి కూలి పెంచమని కూలీలు కోరుతున్నారు. ఈరోజుల్లో రోజు కూలి పని చేస్తే 7, 8, 9, 10 వందలు దాకా ఉంటుంది . ఈ డేంజర్ గ్యాస్ బండలు దింపడానికి కనీసం 10 మంది పడతారు పదిమందికి 2100 పంచితే ఎంత వస్తాయి పాపం మనిషికి 200 తప్ప, వీరి కష్టాన్ని ఎవరు చెప్పుకోవాలో అర్థం కానీ పరిస్థితి అధికారులు ఇటువైపు చూచి కూలి పెంచే విధంగా సహాయం చేయాలని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వెన్నా సాంబశివరెడ్డి నీ మర్చిపోతున్న టిడిపి :



**క్రైం కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పల్నాడు జిల్లా తెదేపా సీనియర్ నేత పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు వెన్న సాంబశివరెడ్డి తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలను పార్టీ గుర్తించటం లేదని ఆయన అభిమానులు పలనాడు జిల్లా తెలుగు తమ్ముళ్లు పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు అంటున్నారు 40 సంవత్సరల నుండి పార్టీకి సేవలు చేస్తూ ఉంటే ఏ పదవి ఇవ్వకపోవడం ఆయనను అగౌరవ పరచడమేనని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు క్రమశిక్షణ గల మేదస్సుగల నాయకున్ని వదులుకుంటే పార్టీ నష్టపోతుందని జిల్లా వ్యాప్తంగా సీనియర్ నేతలు బహిరంగంగా అంటున్నారు సమయం మించి పోలేదని చంద్రబాబు లోకేష్ బాబు వెన్నను గుర్తించి మంచి పదవి ఇవ్వాలని తెలుగు తమ్ముళ్లు చెబుతున్నారు

# దాచేపల్లి మండలంలో ప్రభుత్వ భూములను పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా.

## పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయిలో పర్యటన దాచేపల్లి అభివృద్ధి కోసం స్థల పరిశీలన.





**క్రైమ్ కౌంటర్ : దాచేపల్లి –** పల్నాడు జిల్లా దాచేపల్లి మండలంలో పారిశ్రామిక ప్రగతి మరియు పర్యాటక రంగాన్ని బలోపేత చేసేందుకు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మంగళవారం దాచేపల్లి మండలంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా శ్రీరాంపురం మరియు పొందుగల గ్రామాల్లోని ప్రభుత్వ భూములు, కృష్ణా నది పరివాహక ప్రాంతాలను ఆమె పరిశీలించారు.?పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా శ్రీరాంపురం గ్రామంలో ఇథనాల్ ప్లాంటు ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇందుకోసం అందుబాటులో ఉన్న 100 ఎకరాల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ ప్లాంట్ ఏర్పాటు ద్వారా జిల్లాలో పారిశ్రామిక కార్యకలాపాలు పెరగడమే కాకుండా, స్థానిక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. పర్యాటక కేంద్రంగా పొందుగల బోటింగ్ సదుపాయం, అనంతరం పొందుగల గ్రామంలోని కృష్ణా నది పరివాహక ప్రాంతాన్ని కలెక్టర్ సందర్శించారు. అద్దంకి-నార్కట్‌పల్లి హైవేకు ఆనుకుని ఉన్న గత పుష్కరాల ఘాట్లను పరిశీలించారు. పొందుగల ఘాట్ల వద్ద పర్యాటకుల కోసం త్వరలోనే బోటింగ్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు చేపట్టనున్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ఇక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం, పర్యాటక వసతులను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. పొందుగలను ఒక పర్యాటక సర్క్యూట్‌గా మార్చడం ద్వారా స్థానిక యువతకు జీవనోపాధి కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ వెల్లడించారు నదీ తీరంలోని ఘాట్లను నిరంతరం శుభ్రంగా ఉంచాలని స్థానిక అధికారులను ఆమె ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆర్‌డిఓ మురళీకృష్ణ,పర్యాటక శాఖ అధికారి నాయుడమ్మ, స్థానిక తహసీల్దార్,ఎంపిడిఓ, పొందుగల గ్రామ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చీరాల 17వ వార్డు కౌన్సిలర్ చీమకుర్తి బాలకృష్ణకు ఘన సత్కారం



**చీరాల, మార్చి 17 (ప్రజా క్షేత్రం):** చీరాల మున్సిపాలిటీ 17వ వార్డు కౌన్సిలర్‌గా పనిచేసిన చీమకుర్తి బాలకృష్ణ పదవీకాలం నేటితో ముగియనున్న సందర్భంగా వార్డు ప్రజలు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీమకుర్తి బాలకృష్ణ , తన కౌన్సిలర్ పదవీకాలంలో వార్డు అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. అప్పటి శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు గారి సహకారంతో 17వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

వార్డులో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఏర్పాటు, ఎన్ ఆర్ పి ఎం హైస్కూల్ పార్క్ అభివృద్ధి, "నాడు-నేడు" పథకం కింద పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల కోసం భోజనశాల నిర్మాణం వంటి కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే, దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యలను ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి పరిష్కరించినట్లు వెల్లడించారు.పాపరాజు తోటలో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయడానికి చేసిన కృషిని ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి పరిష్కరించిన ఆయన సేవలను వార్డు ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, మహిళలు మరియు ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిందితులను కాపాడేందుకేనా ఈ డ్రామా.. జగన్‌పై మంత్రి ఫైర్

అమరావతి, మార్చి 17: మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై మంత్రి అనగాని సత్యప్రసాద్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి వివేక హత్య కేసులో నిందితులను కాపాడేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సొంత బాబాయ్ హత్య కేసులో నిందితులతో ప్రెస్‌మీట్లు పెట్టించడం జగన్ దిగజారుడు తనానికి పరాకాష్ఠ అని విమర్శించారు. 'అబద్ధాల పునాదుల మీద పుట్టిన పార్టీ వైసీపీ.. బాబాయ్‌ను చంపింది ఎవరో తెలిసినా సాక్ష్యాలు చెరిపేయడమే మీ పనా?' అని ప్రశ్నించారు.

క్రైమ్ కౌంటర్ క్రిష్ణా

## తిలక్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు.

### ఉపాధ్యాయునిగా మారిన ఎమ్మెల్యే.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** –పట్టణంలోని ప్రకాష్ నగర్‌లో ఉన్న తిలక్ హైస్కూల్‌ను నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యా ప్రమాణాలను, విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన సౌకర్యాలను ఆయన స్వయంగా పరిశీలించారు. కాసేపు ఉపాధ్యాయునిగా మారి విద్యార్థులకు పాఠాలు భోదించారు. క్లిష్టమైన అంశాలను విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం విద్యార్థులతో కలిసి కాసేపు సరదాగా గడుపుతూ ముచ్చటించారు. ముఖ్యంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఏప్రిల్,మే నెలల వేసవి సెలవుల దృష్ట్యా విద్యార్థులకు ఎండల తీవ్రతపై అవగాహన కల్పించారు.వేసవి కాలంలో వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఎండలో తిరగకుండా ఇంట్లోనే ఉండి చదువుకోవాలని, ఎక్కువగా నీరు,పండ్ల రసాలు తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సెలవులను వృథా చేయకుండా సృజనాత్మక పనుల్లో నిమగ్నం కావాలని సూచించారు.ఎమ్మెల్యే రాకతో విద్యార్థిని, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు నాయకులు పాల్గొన్నారు.

## ఆలమూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రికార్డులు పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా

### నూకాంబిక అమ్మవారి జాతరకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి




**ఆలమూరు క్రైం కౌంటర్** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ రాహుల్ మీనా సోమవారం సాయంత్రం ఆలమూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పనితీరును సమీక్షిస్తూ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం చింతలూరు నూకాంబిక అమ్మవారి జాతర సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. క్యూలైన్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, భక్తుల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ పర్యవేక్షణలో ఆలమూరు ఎస్ఐ జి నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేసి జాతర నిర్వహణ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖకు చెందిన ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు.

## రాయనపాడు రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ లో 50సం.వ ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు...

### వర్క్ షాప్ టూర్ నిర్వహించిన చీఫ్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్-ఎన్టీఆర్ జిల్లా,






**ఇబ్రహీంపట్నశీ,మార్చ్, 17(బ్యూరో చీఫ్ సల్మాన్):** రాయనపాడు వ్యాగన్ వర్క్ షాప్ ప్రారంభమై 50 వసంతాలు పూర్తి చేసుకున్నట్లు చీఫ్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్ తెలియజేశారు. రాయనపాడు రైల్వే వ్యాగన్ వర్క్ షాప్ వేడుకలలో ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొంటారని తెలియజేశారు. 50 వ వార్షికోత్సవశీ ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నస్తూ రైల్వే అధికారులు, సిబ్బంది అందరూ కూడా ఈ యొక్క వర్క్ షాపులో ఎటువంటి వ్యాగన్ను బోగీలు వీల్స్ ఏ విధంగా వీ రు తయారు చేస్తారు ఎటువంటి ఇంజనీర్స్ తో విధులు నిర్వహిస్తున్నారు వివరిస్తూ వర్క్ షాప్ టూర్ నిర్వహించిన చీఫ్ మేనేజర్ ఎస్. శ్రీనివాస్.. ప్రతి విభాగంలో పర్యవేక్షణ చేస్తూ వివరంగావ్యాగన్ల సర్వీసింగ్, రీ–హాబిలిటేషన్ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో మీడియా కి వివరించారు. ఈ వ్యాగన్ వర్క్ షాపు విస్తీర్ణం మొత్తం కూడా 310 ఎకరాల విస్తీర్ణం అని తెలియపరిచారు ఇక్కడ నుంచి నెలకు 650 వ్యాగన్ల నిర్వహణ సామర్థ్యంతో దక్షిణ భారత దేశంలోనే ప్రథమ స్థానం పొందిందని చీఫ్ మేనేజర్ శ్రీనివాస్, తెలియజేశారు. ఈ వర్క్ షాప్ లో సిబ్బంది మొత్తం 2400 మంది సిబ్బందితో దేశంలోనే రెండోవ అతిపెద్ద వర్క్ షాప్ గా రాయనపాడు రికార్డు సృష్టించిందని చీఫ్ మేనేజర్ శ్రీనివాస్, వెల్లడించారు. మా పర్యవేక్షణలో నేడు, రేపు రెండు రోజుల పాటు వైభవంగా స్వర్ణోత్సవ వేడుకలు సాగనున్నాయని చీఫ్ మేనేజర్,శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వ్యాగిన్ వర్క్ షాప్ లో ఇంజనీర్లు చీఫ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు జూనియర్ ఇంజనీర్లు, వర్క్ షాప్ సిబ్బంది మీరందరూ కలిసి వర్క్ షాప్ యొక్క ప్రాధాన్యతను వివరించారు.

## పంచ సూత్రాలతో వ్యవసాయం పండగ...

**కూటమి ప్రభుత్వంలో అన్నదాతలకు మేలు...**
**పలివెల శేరిపాలెంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు...**



**అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట క్రైమ్ కౌంటర్** రైతు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, పంచ సూత్రాలతో వ్యవసాయం పండగలా మారుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. కొత్తపేట మండలం పలివెల సేరిపాలెంలో జరిగిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతన్నా మీకోసం కరపత్రాలను ఇంటింటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20వేలను మూడు దఫాలుగా రైతుల ఖాతాల్లో జమ చేసామని తెలియజేశారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో పంచ సూత్రాలతో రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నామని తెలిపారు. నీటి భద్రత కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో పోలవరం వెలిగొండ తదితర ప్రాజెక్టులు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అగ్రిటెక్ లో భాగంగా ఆధునిక వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు మొదలైనవి సబ్సిడీపై అందిస్తుందన్నారు. డిమాండ్ ఆధారిత పంటల సాగుపై రైతులు ఆ అవగాహన పెంచుకోవాలన్నారు.ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, వ్యవసాయధారిత పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తుందని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో రైతులను నిలువునా మోసం చేశారన్నారు. ఏడాదికి రూ.7500 మాత్రమే రైతుల ఖాతాలో జమ చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం చెప్పింది చెప్పినట్లుగా రూ.20 వేలను పీఎం కిసాన్ పథకంతో కలిపి రైతుల ఖాతాలో జమ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ధాన్యం సేకరణ నగదు రైతులకు జమ కావడానికి ఆరు నెలల వరకు సమయం పట్టేది అన్నారు. ఇప్పుడు ధాన్యం అమ్మిన వెంటనే 24 గంటల్లో రైతులు ఖాతాలో నగదు జమవుతుందన్నారు. ఈ విధంగా అన్నదాతల అభ్యున్నతికి అవిశ్రాంతంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసులను పరిష్కరించండి! డీఎస్పీ



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు** సబ్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్స్, సి ఐలతో నెల వారి నేర సమీక్ష సమావేశం మంగళవారంజరిగింది. ఇందులో పిల్లలు, మహిళలు , తదితర కేసుల వివరాలను చర్చించారు. పెండింగ్ లో ఉన్న ఆయాకేసులను త్వరితగతిన పరిష్కరించాలనీ డీఎస్పీ బాలసుబ్రమణ్యం ఆదేశించారు. ఈ సమావేశంలోకందుకూరు, కొండేపి సీఐలు, కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, ఉలవపాడు, కొండేపి పొన్నలూరు, మర్రిపూడి సబ్ ఇన్స్పెక్టర్ , తదితరులు పాల్గొన్నారు.

## సన్మాన కార్యక్రమం



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** నగరపాలక సంస్థ మున్సిపల్ కార్యాలంలో ఏర్పాటుచేసిన చేసిన కౌన్సిల్ సభ్యుల వీడ్కోలు – సన్మాన కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ సంతనూతలపాడు శాసనసభ్యులు బి.న్ విజయ్ కుమార్ , మేయర్ గంగాడ సుజాత , కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.

## ఓఎన్జీసీ అన్యాయాలకు రైతుల గట్టి హెచ్చరిక

**బకాయిలు చెల్లించకుంటే 23 నుంచి నిరాహార దీక్షకు సిద్ధం**

**అంబేద్కర్ కోనసీమ ఆలమూరు**



మండపేట పరిధిలోని పెదపళ్ళ గ్రామ రైతుల భూములను కొనుగోలు చేసినప్పటికీ నగదు చెల్లించకుండానే నిర్మాణాలు చేపడుతున్న ఓఎన్జీసీ అధికారుల వైఖరిపై రైతులు మంగళవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు రావలసిన డబ్బులు చెల్లించకుండానే భూములపై నిర్మాణాలు చేపట్టడం అన్యాయమని పేర్కొంటూ రైతులు ఓఎన్జీసీ గ్యాస్ కలెక్షన్ సెంటర్ వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తికాకుండానే తమ ఆస్తులపై ఓఎన్జీసీ అధికారులు అజమాయిషీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని రైతులు మండిపడ్డారు. వెంటనే పనులను నిలిపివేసి తమకు రావలసిన నగదు చెల్లించాలని నినాదాలు చేశారు. రెండున్నర సంవత్సరాలుగా సమస్య పరిష్కారం కోసం ఓఎన్జీసీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నామని, జిల్లా కలెక్టర్, ఆర్డీవోలకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. తమకు రావలసిన బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే స్పందించి తమకు రావలసిన నగదును చెల్లించకపోతే ఈ నెల 23వ తేదీ నుంచి తమ పొలాల వద్ద నిరాహార దీక్ష చేపడతామని రైతులు స్పష్టం చేశారు. ఈ మేరకు ఓఎన్జీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో సలాది నాగేశ్వరరావు, బొబ్బా వెంకన్న, అల్లూరి సత్యనారాయణ, శ్రీని శ్రీధర్, బలుసు శ్రీనివాస్, కంచర్ల వెంకటేశ్వరరావు, సలాది కృష్ణమూర్తి, వైట్ల జనార్ధన ప్రకాష్, బొబ్బా ఏసుబాబు, పిల్లి వెంకటేశ్వర్లు, బొబ్బా పట్టాభిరామయ్య, యన్నన సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

క్రై కౌంటర్ సినిమా

బుధవారం 18 మార్చి 2026

# తమలపాకుల ఈ సీక్రెట్ గురించి మీకు తెలుసా..?

తమలపాకు, భారతీయ సంస్కృతిలో ప్రాముఖ్యత కలిగిన ఒక మొక్క.. శుభకార్యాల నుండి వ్యాపార ఒప్పందాల వరకు తాంబూలం మార్పిడి ద్వారా బంధాలను, విశ్వాసాన్ని వ్యక్తం చేసే ఒక సంప్రదాయంగా ఇది వేళ్లూనుకుంది. తమలపాకు కేవలం ఆచార వ్యవహారాలకు మాత్రమే పరిమితం కాకుండా, అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఎన్నో ఔషధ గుణాలు దాగున్న తమలపాకు.. బహుళ ప్రయోజనాలను అందిస్తుందని.. ఆరోగ్యానికి ఇది చాలా మంచిదని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు..తమలపాకు జీర్ణక్రియను మెరుగుపరచడం, దగ్గు-జలుబు తగ్గించడం, నోటి దుర్వాసన పోగొట్టడం, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాల ద్వారా రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఇంకా మలబద్ధకం నివారణకు, చర్మ, జుట్టు ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. ఇది ఆయుర్వేదంలో ఒక ముఖ్యమైన ఔషధ ఆకుగా పేర్కొంటారు.

తమలపాకు - సంప్రదాయ ప్రాముఖ్యత:

తమలపాకు చరిత్రను పరిశీలిస్తే, ఇది కేవలం నమలడానికి మాత్రమే కాదని తెలుస్తుంది. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో తాంబూలం ఇచ్చిపుచ్చుకోవడం అనేది రెండు కుటుంబాల మధ్య సంబంధాన్ని, ఒప్పందాన్ని సూచిస్తుంది. పూర్వకాలంలో వ్యాపార లావాదేవీలలో సైతం ఒప్పందాలను దృఢపరచడానికి తాంబూలం వినియోగించేవారని చరిత్ర చెబుతోంది. తాంబూలం మార్పిడిని ఒక రకమైన అగ్రిమెంట్ లేదా బంధంగా భావించేవారు.. ఇది లిఖితపూర్వక ఒప్పందాల అవసరాన్ని తగ్గించేది.

జీర్ణవ్యవస్థకు మేలు: తమలపాకు ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలలో ఒకటి జీర్ణక్రియకు సహాయపడటం.. భారీగా భోజనం చేసిన తర్వాత, ముఖ్యంగా నూనె, స్వీట్లు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు, ఒక తమలపాకును చిన్న పటిక బెల్లం ముక్కతో కలిపి నమలడం వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. ఇది గ్యాస్ట్రిక్ సమస్యలను నివారిస్తుంది, ఆహారం అరగడానికి తోడ్పడుతుంది. రాత్రిపూట దీనిని తీసుకుంటే ఉదయం సుఖ విరేచనం అయ్యేందుకు సహాయపడుతుంది. అయితే, దీనిని అలవాటుగా కాకుండా, అవసరమైనప్పుడు ఔషధంగా మాత్రమే ఉపయోగించాలని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.

కాల్షియం గ్రహణానికి: తమలపాకుతో పాటు కొద్దిగా సున్నం కలిపి నమలడం వల్ల శరీరం కాల్షియంను మెరుగ్గా గ్రహిస్తుంది. కాల్షియం మాత్రల కన్నా ఈ సహజ పద్ధతి ద్వారా శరీరానికి కాల్షియం లభిస్తుందని చెబుతారు. సున్నం చాలా తక్కువ మోతాదులో, తమలపాకుకు పలచగా రాసి తీసుకోవాలి.

పిల్లల్లో కడుపు నొప్పికి ఉపశమనం: చిన్న పిల్లల్లో వచ్చే కడుపు నొప్పి, ఉబ్బరానికి



తమలపాకు ఒక సహజ చికిత్స. తమలపాకుకు కొద్దిగా ఆముదం రాసి, పెనంపై గోరువెచ్చగా వేడి చేసి, పిల్లల పొట్టపై ఉంచి బట్టతో కట్టాలి. ఇలా రెండు సార్లు చేస్తే పొట్ట ఉబ్బరం తగ్గి, జీర్ణక్రియ మెరుగుపడుతుంది.

కళ్ల సంరక్షణకు: కళ్ల వేడిని తగ్గించడానికి, దృష్టి లోపాలను నియంత్రించడానికి తమలపాకును ఉపయోగించవచ్చు. పెరుగు లేదా చిక్కటి మజ్జిగలో తమలపాకులను నలిపి ముంచి, సుమారు అరగంట నుండి రాత్రంతా నానబెట్టాలి. అనంతరం, ఆ మజ్జిగను కళ్లపై వేసుకుని 20-30 నిమిషాల పాటు విశ్రాంతి తీసుకోవాలి. ఇది కళ్ల వేడిని తగ్గించి, దృష్టికి మేలు చేస్తుందని వివరించారు.

తమలపాకు ఇతర ఉపయోగాలు:

తమలపాకుతో బటర్ మిల్క్ (మజ్జిగ) కూడా తయారు చేసుకోవచ్చు. ఒక లీటరు మజ్జిగకు రెండు లేదా మూడు ఆకులు, కొద్దిగా సోంపు, జీలకర్ర, పటిక బెల్లం (తీపి కోసం), లేదా పచ్చిమిర్చి, పుదీనా, అల్లం (కారంగా కావాలంటే) కలిపి మిక్సీ చేసి తాగవచ్చు. తమలపాకుతో బజ్జీలు కూడా తయారు చేస్తారు.. ఇవి రుచిగా ఉంటాయి. అయితే, తమలపాకును వాడేటప్పుడు సరైన పద్ధతిని పాటించడం అత్యవసరం. దీనిని ఔషధంగా భావించి, పరిమితంగా వాడాలి. రోజువారీ అలవాటుగా మార్చుకోవడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు తలెత్తవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తమలపాకులో దాగి ఉన్న ఈ అద్భుత రహస్యాలను తెలుసుకొని, సరైన రీతిలో వినియోగించుకోవడం ద్వారా మనం ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు.




# నా భర్త సూసైడ్ చేసుకోవడానికి కారణం అదే.

సీనియర్ హీరోయిన్ జయసుధ.. రెండు తెలుగు రాష్ట్రల ప్రజలకు ప్రత్యేక పరిచయం అక్కర్లేని పేరు ఆమెది. తన అందం, అభినయంతో తెలుగు సినిమా ఇండస్ట్రీలో సహజనటిగా ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు జయసుధ. ఎన్టీఆర్, నాగేశ్వరరావు, శోభన్ బాబు, కృష్ణ, కృష్ణంరాజు, చిరంజీవి తదితర దిగ్గజ హీరోల సరసన నటించి మెప్పించారు జయసుధ. తెలుగు, తమిళ సినిమాల్లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా వెలుగొందిన ఈ అందాల తార ఇప్పుడు సహాయ నటిగా సిల్వర్ స్క్రీన్ పై కనిపిస్తున్నారు. అయితే గతంలో కంటే ఆమె చాలా తక్కువగా సినిమాలు చేస్తున్నారు జయసుధ. సోషల్ మీడియాలోనూ ఎక్కడా కనిపించడం లేదు. అయితే అప్పుడప్పుడు కొన్ని ఇంటర్వ్యూలకు హాజరవుతుంటారు. కాగా గతంలో జయసుధ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

నటి జయసుధ గతంలో ఓ ఇంటర్వ్యూలో తన జీవితంలోని వ్యక్తిగత సంఘటనలు, ముఖ్యంగా తన భర్త నితిన్ మరణం, దాని చుట్టూ అలుముకున్న పుకార్లు, సోషల్ మీడియా జరుగుతున్న ప్రచారం గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఆమె నితిన్ మరణానికి దారితీసిన పరిస్థితులు, తన వ్యక్తిగత పోరాటాలు, సోషల్ మీడియా విమర్శలపై స్పష్టతనిచ్చారు జయసుధ. నితిన్ మరణం వెనుక అప్పులు కారణమనే ప్రచారాన్ని జయసుధ ఖండించారు. తమ కుటుంబంలో దీర్ఘకాలంగా వస్తున్న కర్స్ (శాపం)గా ఆమె అభివర్ణించిన డిప్రెషన్ సమస్యే దీనికి ప్రధాన కారణమని వివరించారు.

జయసుధ భర్త నితిన్ సోదరుడు, అలాగే వారి అత్తగారి తరఫున మరో ఇద్దరు మహిళలు కూడా ఇలాంటి పరిస్థితిలోనే మరణించినట్లు ఆమె పేర్కొన్నారు. ఒక డిప్రెషన్ లేదా క్లిష్ట పరిస్థితి వచ్చినప్పుడు దానిని ఎదుర్కోలేకపోయేవారని, ఈ బలహీనత కుటుంబంలో ఉన్నదని ఆమె తెలిపారు. తాను డబ్బు సంపాదించే వ్యక్తిని కాబట్టి నితిన్ మరణానికి ఆర్థిక సమస్యలు కారణం కాదని, అప్పులంటే తనకు భయం లేదని స్పష్టం చేశారు జయసుధ. “అప్పుల కోసం ఆత్మహత్య చేసుకునేంత అప్పులు ఎప్పుడూ ఉండేవి కావు” అని ఆమె అన్నారు. సినిమా నిర్మాణాల వల్ల నష్టాలు వచ్చాయని జయసుధ, తాను నితిన్ కోసం సినిమాలు తీశానని, అవి పెద్ద నష్టాలకు దారితీయలేదని అన్నారు. మూడు సినిమాలు బాగా ఆడితే, మూడు సినిమాలు పోయాయని వివరించారు. బయట అనుకునే విధంగా అవి మేజర్ అప్పులు కావని, సాధారణంగా అందరూ ఎదుర్కొనే చిన్నపాటి ఆర్థిక సమస్యలని అన్నారు. అలాగే సోషల్ మీడియాలో కొందరు నితిన్ మరణంపై, తమ కుటుంబంపై తప్పుడు ప్రచారం చేసేవారిని ఆమె విమర్శించారు. “ఒకరిని బాధపెడితే, అది నిజం కానప్పుడు అది తిరిగి వారికి వస్తుంది” అని అన్నారు. నితిన్ మరణం తర్వాత ఆమె కోలుకోవడానికి సమయం పట్టిందని, అయితే కుటుంబ సభ్యులు, కౌన్సెలింగ్ సహాయంతో బయటపడ్డానని తెలిపారు. దిల్‌రాజు సినిమా శతమానం భవతి షూటింగ్ తనకు మానసిక స్థైర్యాన్ని ఇచ్చిందని, ఆ సమయంలో దిల్‌రాజు కూడా తన భార్యను కోల్పోయి అదే పరిస్థితిని ఎదుర్కొన్నారని గుర్తు చేసుకున్నారు.



# ఒక్క క్యారెట్‌తో పుట్టెడు లాభాలు.. ఇది తెలిస్తే అస్సలు వదలరు..



క్యారెట్ ను పచ్చిగా తినడం వలన శరీరానికి అపారమైన ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని వైద్యులు, నిపుణులు సూచిస్తున్నారు. కూరగాయలలో తీయటిదైన క్యారెట్, రుచితో పాటు పోషకాలను కూడా అందిస్తుంది. పచ్చిగా తిన్నా, జ్యూస్ రూపంలో తీసుకున్నా లేదా వండినప్పటికీ, శరీరానికి ఇది ఎంతో మేలు చేస్తుందని.. ప్రతి ఒక్కరూ క్యారెట్ ను తినాలని సూచిస్తున్నారు. వాస్తవానికి క్యారెట్లు పోషకాల గని.. వీటిలో ముఖ్యంగా విటమిన్ ఎ, కె1, బి6, పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి.. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంతోపాటు.. పలు సమస్యలతో పోరాడటంలో సహాయపడతాయి.

క్యారెట్ పచ్చిగా తింటే కలిగే ప్రయోజనాలు ఇవే..

క్యారెట్ లో విటమిన్ ఎ, బీటా కెరోటిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి కంటి చూపును అద్భుతంగా మెరుగుపరుస్తాయి.. కంటి కణాలు క్షీణించకుండా కాపాడతాయి. డైట్ చేసే వారికి క్యారెట్ ఒక చక్కని ఆహారం, ఎందుకంటే ఇందులో ఉన్న ఫైబర్ జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. పచ్చి క్యారెట్ ను మోతాదులో తీసుకుంటే ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు, అయితే మధుమేహం ఉన్నవారు మాత్రం పరిమితంగా తీసుకోవడం మంచిది. మహిళలు క్యారెట్ జ్యూస్ ను రోజూ తాగడం అలవాటు చేసుకుంటే రొమ్ము క్యాన్సర్ వంటివి దరిచేరకుండా ఉంటాయి. అంతేకాకుండా, మంచి మేనిఛాయను కూడా సంతరించుకుంటారు. క్యారెట్ లోని విటమిన్ కె రక్తం గడ్డకట్టడంలో కీలక పాత్ర పోషిస్తే, విటమిన్ సి గాయాలను వేగంగా నయం చేయడానికి దోహదపడుతుంది.

పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు క్యారెట్ ఎంతో సహాయపడుతుంది. ఇందులో అధికంగా ఉండే క్యాలరీలు, విటమిన్లు మెదడు వికాసానికి కూడా తోడ్పడతాయి. రోజుకో గ్లాసు క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది, వ్యాధి నిరోధక శక్తి మెరుగుపడుతుంది.

నెలసరి సరిగా రానివారు క్యారెట్ జ్యూస్ తీసుకుంటే సమస్య తగ్గుతుంది. గర్భిణీ స్త్రీలకు ఇది చాలా మంచిది, ఎందుకంటే ఇందులో బి కాంప్లెక్స్ విటమిన్స్ పుష్కలంగా ఉండటం వల్ల రక్తహీనత సమస్యను తగ్గిస్తుంది.

పచ్చి క్యారెట్ ను రోజు తినడం వలన కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు, జీర్ణ సంబంధమైన వ్యాధులను నివారించవచ్చు. క్యారెట్ లో పొటాషియం, ఐరన్, సోడియం, మాంగనీస్, అయోడిన్ వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని అనేక రుగ్మతల నుండి కాపాడతాయి.

శాకాహారులలో కనిపించే అనీమియా వంటి లోపాలను క్యారెట్ ద్వారా అధిగమించవచ్చు. నరాల బలహీనతకు క్యారెట్ ఒక మంచి ఔషధంగా పనిచేస్తుంది. క్యారెట్ మధుమేహాన్ని అదుపులో ఉంచడంలో కూడా సహాయపడుతుంది.

# కొత్త కారు కొనాలా? సెకండ్ హ్యాండ్ కారు కొనాలా? మీ డౌట్ క్లియర్ చేసే వార్త!

ఇండియలో కారు కొనుగోలు చేయాలనుకునే చాలా మంది ముందుగా ఎదుర్కొనే ప్రధాన సందేహం కొత్త కారు కొనాలా లేదా సెకండ్ హ్యాండ్ కారు కొనాలా? పెరుగుతున్న వాహన ధరలు, రుణ వడ్డీ రేట్లు, నిర్వహణ ఖర్చుల నేపథ్యంలో ఈ నిర్ణయం మరింత కీలకంగా మారుతోంది. కొత్త కారు కొనుగోలు చేస్తే తాజా సాంకేతికత, మెరుగైన భద్రతా ఫీచర్లు మరియు తయారీదారు వారంటీ లభిస్తాయి. సాధారణంగా కొత్త వాహనాలకు 3 నుండి 5 సంవత్సరాల వరకు వారంటీ ఉండటం వల్ల ప్రారంభ సంవత్సరాల్లో పెద్దగా మరమ్మతు ఖర్చులు ఉండవు. అదనంగా, ఇంధన సామర్థ్యం, భద్రతా ప్రమాణాలు కూడా కొత్త మోడళ్లలో మెరుగ్గా ఉంటాయి. అయితే కొత్త కారు కొనుగోలు చేసిన వెంటనే దాని విలువ తగ్గడం ప్రారంభమవుతుంది. మొదటి రెండు నుండి మూడు సంవత్సరాల్లోనే వాహనం విలువ గణనీయంగా పడిపోతుందని ఆటో రంగ నిపుణులు చెబుతున్నారు.

మరోవైపు సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేయడం తక్కువ బడ్జెట్ ఉన్న వారికి అనుకూలంగా ఉంటుంది. అదే మోడల్ కారును కొత్త ధర కంటే చాలా తక్కువకు కొనుగోలు చేసే అవకాశం ఉంటుంది. డిప్రెషియేషన్ ఇప్పటికే జరిగి ఉండటం వల్ల





విలువ తగ్గుదల ప్రభావం కూడా తక్కువగా ఉంటుంది. అయితే సెకండ్ హ్యాండ్ వాహనం కొనుగోలు చేసే ముందు కొన్ని విషయాలను తప్పనిసరిగా పరిశీలించాలి. వాహనం ప్రమాదాల్లో పాల్గొన్నదా, ఇంజిన్ పరిస్థితి ఎలా ఉంది, సర్వీస్ రికార్డులు ఉన్నాయా వంటి అంశాలను సరిచూడాలి. అవసరమైతే నిపుణుల సహాయం తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం కొనుగోలుదారుడి బడ్జెట్, వాహనం ఉపయోగం, నిర్వహణ సామర్థ్యాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలి. ఎక్కువకాలం ఉపయోగించాలనుకుంటే కొత్త కారు అనుకూలం. తక్కువ బడ్జెట్‌లో వాహనం అవసరమైతే సెకండ్ హ్యాండ్ కారు మంచి ఎంపిక కావచ్చు. కాబట్టి కారు కొనుగోలు చేసే ముందు అన్ని అంశాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In